



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680






సంపుటి : 3 | సంచిక : 352 | ఆగస్టు 23 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




# కాంగ్రెస్‌లో మొదలైన లొల్లి..!

## అచ్చ కాంగ్రెస్ vs పచ్చ కాంగ్రెస్‌గా విడిపోతున్న క్యాడర్..?

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 22**

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత అసంతృప్తి చర్చనీయాంశంగా మారుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన పాత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒకవైపు.. ఇటీవల పార్టీలోకి వచ్చిన కొత్త వర్గాలు మరోవైపు అన్నట్లుగా పరిస్థితి తయారైందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

**పెత్తనం ఎవరిది..? పదవులు ఎవరికీ..?**

పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ పదవులు, ప్రభుత్వ నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టు పనుల్లో కొత్తగా చేరిన వర్గాలకు అధిక ప్రాధాన్యం లభిస్తోందని పాత కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఏళ్ల తరబడి పార్టీ జెండా మోసిన వారికి మాత్రం తగిన గుర్తింపు దక్కడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోందని చర్చ జరుగుతోంది.

**సీనియర్లకు ప్రాధాన్యం తగ్గిందా..?**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,

(మిగతా 2వ పేజీలో..)

## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 22**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో పర్యటిస్తున్నారు. లండన్‌లో పలువురు ప్రతినిధులతో సీఎం భేటీ అవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ అభివృద్ధిపై చర్చిస్తున్నారు. ఈరోజు (శనివారం) లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్, ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో లివర్‌పూల్ ప్రతినిధులు చర్చించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, క్రియేటివ్ ఎకానమీపై భాగస్వామ్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు లివర్‌పూల్ ప్రతినిధుల బృందం అక్టోబర్‌లో రానుంది. హైదరాబాద్

(మిగతా 2వ పేజీలో..)






మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో లివర్‌పూల్ ప్రతినిధుల భేటీ



పర్యటనలో లివర్‌పూల్ భాగస్వామ్యంపై అధికారిక ఒప్పందానికి సన్నాహాలు చేస్తున్నారు. లండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు: సీఎం సలహాదారు రామకృష్ణారావులండన్ ఇంపీరియల్ కాలేజీతో తెలంగాణ భాగస్వామ్యంపై చర్చలు జరిగాయని సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు తెలిపారు. ఇంపీరియల్ కాలేజీని సందర్శించామని అన్నారు. ఆ కాలేజీ ప్రతినిధులతో విద్యా సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించామని వెల్లడించారు. తెలంగాణలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులపై పరిశీలిస్తున్నామని అన్నారు. పరిశోధన, విద్యార్థులు – అధ్యాపకుల మార్పిడిపై ఇంపీరియల్ ఆసక్తి చూపిస్తోందని వివరించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఇంపీరియల్ ప్రతినిధులకు ఆహ్వానించామని రామకృష్ణారావు చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. బిజినెస్ విద్యలో ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా ఇంపీరియల్ కాలేజ్‌కి పేరొందని వెల్లడించారు. అంతర్జాతీయ విద్యా కేంద్రంగా తెలంగాణ అభివృద్ధికి భాగస్వామ్య చర్చలు జరిగాయని వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కార్యక్రమాలకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నట్లు రామకృష్ణారావు పేర్కొన్నారు..

## కాంగ్రెస్‌లో మొదలైన లొల్లి..!

(మొదటి పేజీ తరువాయి)

చిన్నారెడ్డి, కొండా సురేఖ, శ్రీనివాస్‌యాదవ్ వంటి సీనియర్ నేతల వర్గాలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే విమర్శలు కూడా పార్టీ శ్రేణుల్లో వినిపిస్తున్నాయి. అయితే ఇవి ఆయా వర్గాల నుంచి వస్తున్న రాజకీయ ఆరోపణలు, చర్చలేనని గమనించాలి.

మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ కొత్త వర్గాల హవా?

ప్రస్తుతం మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలే ఎక్కువగా కనిపిస్తున్నారని పాత కాంగ్రెస్ నేతలు అంటున్నట్లు సమాచారం. అధికారంలోకి రావడానికి ముందు పార్టీ కోసం కష్టపడిన వారికి మాత్రం అవకాశాలు రావడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది.

జెండాలు మోసింది మేము..జిందాబాద్లు కొట్టింది మేము..పదవులు,పనులు మాత్రం మీకా?

అంటూ పాత కాంగ్రెస్ కార్యకర్తలు లోలోపల మండిపడుతున్నారనే చర్చ సాగుతోంది. బయటకు తమ అసంతృప్తిని చెప్పుకోలేక.. లోపల దాచుకోలేక కొందరు నాయకులు ఇబ్బంది పడుతున్నారని పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

అచ్చ కాంగ్రెస్.. పచ్చ కాంగ్రెస్..

పార్టీలో పాత, కొత్త వర్గాల మధ్య పెరుగుతున్న ఈ దూరం భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పాత కాంగ్రెస్ శ్రేణుల్లో అసంతృప్తిని పార్టీ అధిష్ఠానం గుర్తించి పరిష్కరిస్తుందా..? లేక వర్గపోరు మరింత ముదిరి పార్టీకి నష్టం చేస్తుందా..? అనేది వేచి చూడాల్సిందే.



## ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం:మాజీ మంత్రి హరీశ్‌రావు

**మన దునియా,నంగునూరు:ఆగస్టు 22**

నంగునూరు: కాళేశ్వరం జలాల రాకతో సిద్దిపేట జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు నూతన అవకాశాలు ఏర్పడ్డాయని, ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం లభించే అవకాశం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలోని నర్మెట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని శనివారం వారు సందర్శించారు.ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలను పరిశీలించిన హరీశ్‌రావు.. ఆయిల్‌పామ్ గెలల క్రషింగ్, ఫ్యాక్టరీ నిర్మాణం, ఆయిల్ తయారీ ప్రక్రియ తదితర అంశాలను ప్రశాంత్‌రెడ్డికి వివరించారు. అనతికాలంలోనే నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ 60 వేల మెట్రిక్ టన్నుల క్రషింగ్ సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విజయమని వారు పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు మంచి ఫలితాలు, ఆదాయం లభించడం సంతోషకరమైన విషయమన్నారు.

**కాళేశ్వరం జలాలతో కొత్త సాగుకు బాట..**

సిద్దిపేట ప్రాంతానికి కాళేశ్వరం జలాలు అందుబాటులోకి రావడం ఆయిల్‌పామ్ సాగుకు నాంది పలికిందని హరీశ్‌రావు అన్నారు. గతంలో సాగునీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ ప్రాంతంలో నీటి లభ్యత పెరగడంతో రైతులు ప్రత్యామ్నాయ, దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే పంటల వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయ అవకాశాలు ఉంటాయని, రైతులు ఈ పంట వైపు మరింతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల ఆసక్తికి అనుగుణంగా అవసరమైన ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రిఫైనరీ పనులు వెంటనే ప్రారంభించాలి నర్మెటలోని ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రక్రియతో పాటు భవిష్యత్తులో రిఫైనరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మాజీ మంత్రులు తెలిపారు. రిఫైనరీ పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత ఆయిల్‌ఫెడ్ అధికారులను



ఆదేశించారు. ముడి పామాయిల్ నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి రిఫైనరీ ఏర్పాటు దోహదపడుతుందని, తద్వారా ప్రాంతీయంగా ఆయిల్‌పామ్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలి..**

ఫ్యాక్టరీకి క్రషింగ్ కోసం వచ్చే రైతులకు అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి సూచించారు. రైతులకు పంట సాగు, గెలల సేకరణ, క్రషింగ్, దిగుబడి తదితర అంశాలపై అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, మొక్కల లభ్యతను మరింత పెంచాలని సూచించారు.

**రైతు సంక్షేమమే లక్ష్యంగా..**

కాళేశ్వరం జలాల సద్వినియోగంతో సిద్దిపేటలో ఆయిల్‌పామ్ సాగును విస్తరించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ అనతికాలంలోనే 60 వేల మెట్రిక్ టన్నుల క్రషింగ్ పూర్తి చేయడం ఈ ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగు భవిష్యత్తుకు ఆశాజనక సంకేతమని అన్నారు.

## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 22**

హైదరాబాద్‌లోని మాదాపూర్ సర్కిల్ పరిధి గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఈరోజు (శనివారం) ఏడంతస్తుల భవనం కుప్పకూలింది. కేవలం 50 గజాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా పక్కకు వాలి సమీపంలోని వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఆ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఈ బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాలను నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది.

రెండు మృతదేహాలను గుర్తించాం: సుధాకర్ రావు

ఈ ప్రమాదంపై రీజనల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ రావు ఏబీఎన్ – ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. భవనం కుప్పకూలిందనే సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలికి చేరుకున్నామని తెలిపారు. విక్టిమ్ లొకేషన్స్ సిస్టం ద్వారా శిథిలాల కింద రెండు మృతదేహాలు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆ మృతదేహాలను వెలికి తీసి పోలీసులకు అప్పగించామని చెప్పారు. ఇంకా శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా అని తనిఖీలు చేస్తున్నామని అన్నారు. లభ్యమైన రెండు మృతదేహాల్లో.. ఒక మృతదేహం వద్ద కేబుల్స్ లభించాయని.. దీన్నిబట్టి అతను ఎలక్ట్రిషన్‌గా భావిస్తున్నామన్నారు. మరో వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. ఉదయం భవనంలోకి పనిచేయడానికి ఇద్దరు వచ్చినట్లుగా స్థానికులు చెప్పారని సుధాకర్ రావు పేర్కొన్నారు..



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఆగస్టు । ఆదివారం । 23 । 2026



# మాజీ మావోయిస్టు కామ్రేడ్ కుంటోల్ల జంగయ్య సేవలు చిరస్మరణీయం..

**నేరెళ్ల చెరువులో అతని జ్ఞాపకాలు పదిలం..**

**జంగయ్య కు గ్రామస్తుల ఘన నివాళి**

**మన దునియా,ఫరూక్ నగర్, నేరెళ్ల:ఆగస్టు 22**



నిరుపేద ప్రజల తరపున పోరాడే కామ్రేడ్ గా జంగయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఫరూక్ నగర్ మండలం నేరెళ్ల చెరువు గ్రామస్తులు కొనియాడారు. కామ్రేడ్ కుంటొౌల్ల జంగయ్య అలియాస్ రవి, దివాకర్ కమ్యూనిస్టు మావోయిస్ట్ నాయకుడిగా నిరుపేదలకు అండగా నిలిచిన జంగయ్యను 2005లో కల్వకుర్తి పరిధిలో అక్కడి పోలీసులు చిత్రహింసలకు గురిచేసి ఎన్ కౌంటర్ పేరిట హతమార్చారని అతని తల్లి పేర్కొన్నారు. నిరుపేదలకు అండగా నిలిచి 35 సంవత్సరాల వయసులోనే దివాకర్ కన్నుమూశారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల మావోయిస్ట్ కార్యదర్శిగా పనిచేసిన జంగయ్య ఫరూక్ నగర్ మండలం నేరేడ్ చర్ల గ్రామానికి చెందిన బుచ్చయ్య అయిదుగురు కుమారులలో ఒకరని గుర్తు చేశారు. ఒకటి నుంచి రెండు తరగతులు గ్రామంలో చదివిన ఆయన, నాలుగు నుంచి ఐదవ తరగతి వరకు సమీప బూర్గుల గ్రామంలో చదివారని అన్నారు. 6,7,8 బాలానగర్ లో చదివిన ఆయన 9 ,10 తరగతి గట్టులో చదివారన్నారు. సిటీ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేశారని గుర్తు చేశారు. కళాశాల సమయంలోనే రాడికల్స్ యూనియన్ లో సభ్యుడుగా చేరి ఉద్యమం మావోయిస్టుల వైపు ఆకర్షితుడయ్యారని అన్నారు.



1991నుంచి 99 మధ్యల వివిధ దళాలలో ఆయన పని చేశారని పేర్కొన్నారు. పీపుల్స్ వార్ పార్టీలో జంట నగరాల కార్యదర్శులుగా కూడా ఆయన పని చేశారన్నారు. 1999 నుంచి 2002 వరకు గిరాయిపల్లి కమాండర్ గా కూడా ఆయన కొనసాగారని గుర్తు చేసుకున్నారు. 2005లో ఆయన అమరుడు అయ్యే వరకు కూడా నిరుపేదల పక్షాన ప్రాణాలకు తెగించి పోరాడారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా నేరెళ్లపల్లిలో ఆయన సమాధి వద్ద కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఇటీవల ఇతని భార్య భారతమ్మ కగార్ ఆపరేషన్లో భాగంగా కేంద్రం ఎదుట వెళ్ళిపోయారు..

# చిన్నారుల రక్షణ.. అందరి బాధ్యత

**బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద**

**సూర్యాపేట ఆగష్టు:22**

సమాజంలో చిన్నారులకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ పి.లక్ష్మీ శారద స్పష్టం చేశారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో.. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు (జిల్లా బాలల పరిరక్షణ అధికారులు) నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు కేవలం తిండి, నిద్ర, చదువు మాత్రమే సరిపోవని.. వారి మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు తగిన ప్రేమ, సంరక్షణ, సమాన అవకాశాలు అందించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు, ఆరోగ్యం, రక్షణను ప్రతి బాలుడికి అందేలా చూడాలన్నారు. చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. అదే సమయంలో మగపిల్లలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.

పాఠశాలల్లో నమ్మకమైన వాతావరణం ఉండాలి..

బడిలో విద్యార్థులు తమ సమస్యలను భయం లేకుండా ఉపాధ్యాయులతో పంచుకునేలా నమ్మకమైన వాతావరణాన్ని సృష్టించాలని జడ్జి సూచించారు. సమాజంలో ఉన్న దురాచారాలు, వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. బడులు, వసతి గృహాల్లో పిల్లల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశ అని.. ఈ సమయంలో



వారిపై సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు. తరగతి గదుల్లో హింస, వేధింపులు వంటి వాటిని గుర్తించి బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. పాఠశాల ప్రార్థనా సమయాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం, వివిధ బాధ్యతలు అప్పగించడం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గురుకులాల ఒప్పందం ప్రకారం ఎంపిక చేసిన ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా గుర్తిస్తూ ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ద్వారా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీస్ భరోసా, పోలీస్ అక్క, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయని వివరించారు. చిన్నారులు ఎలాంటి వ్యసనాలకు, డ్రగ్స్‌కు లోనుకాకుండా జాగ్రత్తపడితేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఫార్హీన్ కౌసర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అపూర్వ రవళి, జిల్లా అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవికుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం. స్రవంతి, డీడబ్ల్యూఓ నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్...

**మన దునియా,న్యూఢిల్లీ:ఆగస్టు 22**

పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ స్టులే.!!సుప్రీం కోర్ట్ ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు,అక్రమ సంపాదన దందాలు చేసే వారు,వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు:సుప్రీం కోర్ట్ శాటిలైట్ ఛానెల్స్,యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని,వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై,అట్టి పోలీస్ లపై వేట తప్పదు:



## పేదల సంక్షేమమే లక్ష్యం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

**మన దునియా,సిద్దిపేట జిల్లా, దుబ్బాక:ఆగస్టు 22**




పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ సంఘాలు పనిచేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. సమాజంలోని పేదలకు అండగా నిలిచి, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయడమే నిజమైన సంక్షేమమని అన్నారు.సిద్దిపేటలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజబహదూర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డితో కలిసి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కొత్వాల్‌గా పనిచేసిన రాజబహదూర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి తన పదవిని ప్రజాసేవకు ఒక సాధనంగా మలుచుకున్న మహనీయుడని కొనియాడారు.

## 250 మోడిఫైడ్ సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించిన పోలీసులు

**మన దునియా,సిద్దిపేట జిల్లా: ఆగస్టు 22**



సిద్దిపేట: ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు.సిద్దిపేట జిల్లా లో మోడీఫైడ్ సైలెన్సర్స్ తో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న దాదాపు 250 సైలెన్సర్స్ లను సిద్దిపేట బ్లాక్ ఆఫీస్ కార్యాలయం వద్ద రోడ్డు రోలర్ తో ఉక్కుపాదం మోపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట లో మోడీఫైడ్ సైలెన్సర్స్ పై అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇలాంటి సైలెన్సర్స్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి దాదాపు 250 సైలెన్సర్స్ ను గుర్తించి తీసివేయించామన్నారు. వాటిని శనివారం మొత్తం డిస్ట్రాయ్ చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మీ కుటుంబం క్షేమం కోసమే తమ ప్రయత్నం అని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాపోవడం వల్ల ఎన్నో సంఘటన్లు జరిగి కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. సిద్దిపేట టౌన్ లో చాలా ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## 90 మంది పోలీస్ సిబ్బందికి సీపీ రష్మి పెరుమాళ్ పురస్కారాలు

**మన దునియా,సిద్దిపేట:ఆగస్టు 22**



సిద్దిపేట: ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, సిబ్బంది మొత్తం 90 మందికి ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలను అందజేసిన సిద్దిపేట సిపి రష్మి పెరుమాళ్, గడిచిన 6 నెలల కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, సంక్లిష్టమైన కేసులను ఛేదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిద్దిపేట కమిషనరేట్ పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి మొత్తం 90 మందికి శనివారం నిర్వహించిన 'రివార్డ్ మేళా' వేదికగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, IPS ప్రశంసా పత్రాలు మరియు నగదు పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ:రాత్రింబవళ్లు ప్రజల రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరి కృషిని గుర్తించి ప్రోత్సహించడమే ఈ రివార్డ్ మేళా ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో పని చేస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది సంఖ్యలో పాల్గొన్నారు.

## బెంగళూరులో భారీ నగదు పట్టివేత.. కారులో రూ.9 కోట్లు సీజ్..!!

**మన దునియా,కర్ణాటక:ఆగస్టు 22**




కర్ణాటక రాజధాని బెంగళూరులో భారీగా నగదు పట్టుబడింది. కారులో తరలిస్తున్న సుమారు రూ.9 కోట్ల నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో దాడి చేసి ఈ నగదును పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బెంగళూరు నుంచి నగదును తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సమాచారం ఆధారంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కారులో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు గుర్తించి సీజ్ చేశారు. నగదును తూత్తుకుడికి తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంలో సచిన్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# సహజ న్యాయసూత్రం ప్రకారం ఆ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదు: మల్లు రవి

మన దునియా,హైదరాబాద్,ఆగస్టు 22



కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తోందని బీసీలను ఒకలా, రెడ్డిలను మరోలా చూడట్లేదని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. ఈ రోజు(శనివారం) ఏబీఎన్‌తో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందించారు. కొండా సుస్మిత వ్యవహారంపై అధిష్ఠానం స్పందించిందని, ఈ మేరకు మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందన్నారు. దీనిపై మంత్రి సురేఖ వాట్సాప్‌లో వివరణ లేఖను పంపినట్టు తెలిపారు. అయితే.. ఈ లేఖపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో పార్టీ పెద్దలు చర్చిస్తున్నారని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని పేర్కొన్న కొండా సురేఖ వివరణను మల్లు రవి వ్యతిరేకించారు. 'పార్టీకి వ్యతిరేకంగా ఒకరు మాట్లాడుతుంటే దేవదాయశాఖ మంత్రి హోదాలో ఉన్న కొండా సురేఖ ఎందుకు స్పందించలేదు? పార్టీ సహజ న్యాయ సూత్రాల ప్రకారం ఖండించాల్సింది. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారు?' అని ప్రశ్నించారు. కాగా.. గతంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై సుస్మిత వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన అంశంపై కూడా మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డిపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని, సమయం వచ్చినప్పుడు ఆ విషయాన్ని సుమోటోగా స్వీకరిస్తామని మల్లు రవి స్పష్టం చేశారు..

# నిజామాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్.. మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :



నిజామాబాద్ నగరంలో పర్యటించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పలు కాలనీల్లో మార్నింగ్ వాక్ చేశారు. ఇప్పటికే పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్దిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాల జీవితాల్లో తీసుకొస్తున్న మార్పును ప్రత్యక్షంగా చూడటం ఒక గొప్ప అనుభూతి అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. హైదరాబాద్ తరహాలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల టవర్స్?ను రాష్ట్రంలోని ఇతర పట్టణాలలో కూడ నిర్మించేలా నిజామాబాద్ నుండి శ్రీకారం చుడుతామని మంత్రి ప్రకటించారు. దీని కోసం నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హౌసింగ్ శాఖకు సంబంధించిన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

8 లక్షల ఇళ్లు..

ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రెండు విడతలు, హైదరాబాద్లో ఇచ్చే మొదటి విడత ఇండ్లతో కలిసి 8 లక్షల ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల ఇండ్లు పూర్తయి గృహప్రవేశాలు కూడా జరిగాయన్నారు. అనంతరం మంత్రి నిజామాబాద్ నగరంలో గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ ఇళ్లను పరిశీలించారు. ఆ ఇళ్లలో పనులు పూర్తి చేసి, అర్హులైన లబ్దిదారులకు ఎంపిక చేసి మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి హల్‌చల్.. సీఐ, కానిస్టేబుల్‌కు గాయాలు..

### నిజామాబాద్ జిల్లాలో పోలీసులపై దాడి

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:



నిజామాబాద్ జిల్లాగంజాయి మత్తులో వ్యక్తి పోలీస్ స్టేషన్‌లో హల్‌చల్ చేశాడు. పోలీసులపై దాడికి సైతం తెగబడ్డాడు. ఈ ఘటన బోధన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బోధన్ పోలీస్ స్టేషన్ ఓ మహిళ చికిత్స విషయమై.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ మండలం కొప్పర్గా గ్రామానికి చెందిన ఓ మహిళ చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి కొన్నిరోజుల క్రితం వచ్చింది. అక్కడ చికిత్స అనంతరం ఆమె కొప్పర్గకు వెళ్లిపోయింది. అయితే శుక్రవారం రాత్రి ఆ గ్రామానికి చెందిన సాయిలు అనే వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి హల్‌చల్ చేశాడు. సదరు మహిళకు ఇచ్చిన ట్రీట్ మెంట్ ఏమిటని ప్రశ్నిస్తూ డ్యూటీ డాక్టర్?తో వాగ్వాదానికి దిగాడు. దీంతో భయభ్రాంతులకు గురైన వైద్యురాలు, సిబ్బంది కలిసి డయల్? 100కు ఫోన్ చేశారు. పోలీసులు స్పందించి ఆస్పత్రికి చేరుకుని ఆ వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

పోలీస్ స్టేషన్‌లో హంగామా..

అయితే గంజాయి మత్తులో ఉన్న ఆ వ్యక్తి ఆగ్రహంతో సీఐ, కానిస్టేబుల్?పై దాడికి తెగబడ్డారు. సీఐ తొడపై దాడి చేశాడు. . అలాగే కానిస్టేబుల్ వేలు కొరకడంతో కొద్దిభాగం తెగిపోయింది. దీంతో హతాశులైన పోలీసులు వెంటనే ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పాలిటెక్నిక్ విద్యను, అస్తిత్వం ను కాపాడుకుంటాం, పీపీపీ యూనివర్శిటీలోకి పాలిటెక్నిక్ విలీనాన్ని ఆమోదించిన మంత్రిమండలి తీర్మాణ ప్రతుల్ని బహిర్గతం చేయాలి





- పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్, డి.ఎస్.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్ డిమాండ్

మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 22

విషయం: తెలంగాణ విద్యాచట్టం 1982 నుండి తొలగించి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ (పీపీపీ) చట్టం 2024 లోకి పాలిటెక్నిక్ ను విలీనం చేస్తున్నట్లు ఇటీవల కేబినెట్ సమావేశంలో రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన బిల్లుకు సంబంధించిన ప్రతులన్నింటినీ వెంటనే బహిర్గతంచేసి పాలిటెక్నిక్ వ్యవస్థకు ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్, డి.ఎస్.ఎఫ్ వ్యవస్థపాక ఎరవెల్లి జగన్ డిమాండ్ చేసారు. ఈ రోజు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మసాబ్ ట్యాంక్ హైదరాబాద్ లో తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్, డి.ఎస్.ఎఫ్ వ్యవస్థపాక అధ్యక్షులు ఎరవెల్లి జగన్ అధ్యాక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి సంఘాల ప్రతినిదులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొని మాట్లాడటం జరిగింది.త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ప్రకటించారు.వారు మాట్లాడుతు దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను, భూములతో సహా, పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌లో నడిచే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' పరిధిలోకి నెట్టడం వెనుక కార్పొరేట్ ప్రయోజనాలు దాగున్నాయని ఆరోపించారు. పాలిటెక్నిక్, ఐటీఐలను 'శక్తి'శాఖ పరిధిలోకి మారుస్తూ ఇచ్చిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల ద్వారానే ఉన్నత స్థాయికి ఎదిగామని, నేడు ఆ విద్యా వ్యవస్థ ఉనికిని, స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోవడానికి తమ జూనియర్ల పక్కన నిలబడతామని స్పష్టం చేశారు. విలువైన కాలేజీ భూములను కార్పొరేట్ అవసరాలకు వాడుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి, జీవో 97పై పునరాలోచించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని, సచివాలయం ముట్టడికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈమేరకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీలోకి ఎస్బిటీఈటీ బోర్డును సైతం కలపాలని రాజ్యాంగ విరుద్ధమైన బిల్లును మంత్రిమండలి ఆమోదించిందని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ నిర్వీర్యానికి దారితీస్తున్న జీవో నెంబర్ 97 ను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులు గత వారంరోజులుగా రోడ్డెక్కి పోరాడుతున్నా జీవోను రద్దు చేయడంలేదని పైగా పోరాడుతున్నవారి హక్కులను కాలరాసేవిధంగా కళాశాలల్లో పోలీసులను మోహరించి ఉక్కుపాదంతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తుందని అన్నారు. పారదర్శక పాలనలో ఈ ప్రజా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఇటీవలి మంత్రిమండలి తీర్మాణం సంబంధిత ప్రతులను పాలిటెక్నిక్ వ్యవస్థకు బహిరంగంగా అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎరవెల్లి జగన్ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జీటీ‌ఉ పూర్వ విద్యార్థి నాయకులు జనార్దన్, సుదీర్, మసాబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి ప్రతినిధులు మనిదర్, గోవింద్, ప్రేమ్ చందు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 31 మంది జీవితాల్లో వెలుగులు నింపిన జనతా ట్రస్ట్ - విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్లు





**పేదవాడి కంటి వెలుగు కోసం జనతా ట్రస్ట్ చేస్తున్న సేవకు నిదర్శనం మరోసారి రుజువైంది**

మన దునియా,నల్లబెల్లి:ఆగస్టు 22

నల్లబెల్లి మండల ప్రజల కోసం జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర ఐ ఫౌండేషన్ ఇండియా, శ్రీ కాంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన భారీ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది.ఈ శిబిరంలో వందల మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వైద్యుల సూచన మేరకు 31 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వెంటనే వారిని ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించి, అత్యాధునిక పద్ధతిలో విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని, తిరిగి కంటి చూపు పొంది, ఆరోగ్యంగా ఈరోజు నల్లబెల్లికి తిరిగి వచ్చాన 31 మంది లబ్ధిదారులు. గత కొన్ని సంవత్సరాలుగా దృష్టి లోపంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ఆపరేషన్ చేయించుకోలేక ఇంటికే పరిమితమైన 31 మంది బాధితులు ఈ రోజు కంటి వెలుగు పొందిన లబ్ధిదారుల ఆనందం మాటల్లో చెప్పలేనిది! జనతా ట్రస్ట్ వల్లే మాకు మళ్ళీ చూపు వచ్చింది. జనతా ట్రస్ట్ చైర్మన్ లిగోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారికి జీవితాంతం రుణపడి ఉంటాం" అంటూ కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవే మా లక్ష్యం –ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత– జనతా ట్రస్ట్ ఈ సందర్భంగా జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల అర్హ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ "పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించడమే మా లక్ష్యం. 31 మంది జీవితాల్లో వెలుగులు నింపడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తాము" అని తెలిపారు.

# జీజీహెచ్ పైనుంచి దూకి రిమాండ్ ఖైదీ ఆత్మహత్యాయత్నం

**నిజామాబాద్ జిల్లాలో హల్ చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం రేపింది**

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసుల కట్టుదిట్టమైన భద్రతలో ఓ నిందితుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నిజామాబాద్ జీజీహెచ్ పైనుంచి దూకాడు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్పించారు.పోలీసుల కట్టుదిట్టమైన భద్రతలో ఓ నిందితుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన నగరంలోని జిల్లా జనరల్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా జైలు నుంచి వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో లకావత్ రాజు అనే వ్యక్తిపై కేసు నమోదైంది. ఈ కేసులో భాగంగా అతడిని ఇటీవల సారంగపూర్ సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే శనివారం సాధారణ వైద్యపరీక్షల్లో భాగంగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అతడిని తీసుకొచ్చారు. అయితే జైలు పోలీసుల ఎస్కార్ట్ మధ్య ఉన్న లకావత్ రాజు వారిని తప్పించుకుని జీజీహెచ్ మూడో అంతస్తు నుంచి కిందికి దూకాడు. దీంతో అతడి తలకు, ఛాతిలో బలమైన గాయాలయ్యాయి. హఠాత్తుగా జరిగిన ఈ ఘటన నుంచి తేరుకున్న పోలీసులు వెంటనే రాజును జీజీహెచ్‌లోని ఎమర్జెన్సీ వార్డులో చేర్పించారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన జీజీహెచ్‌లో కలకలం రేపింది.



# సాయి షిర్డీ ఎక్స్‌ప్రెస్‌లో 24.3 కిలోల గంజాయి పట్టివేత

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

గంజాయి రవాణా కోసం గుర్తుతెలియని వ్యక్తి తమకు రూ.10 వేలు ఇచ్చినట్లు నిందితులు వెల్లడించారని అధికారులు తెలిపారు.సాయి షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలులో అక్రమంగా తరలిస్తున్న 24.3 కిలోల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గంజాయి రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారంతో ఆర్‌పీఎఫ్ పోలీసులు, నిజామాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

**నిజామాబాద్ రెండు సూట్‌కేసుల్లో గంజాయి**

తెల్లవారుజామున 12.35 గంటల సమయంలో సాయి షిర్డీ రైలులో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులు తమ సీట్ల కింద రెండు సూట్‌కేసులతో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్నట్లు గుర్తించిన అధికారులు వారిని తనిఖీ చేశారు. సూట్‌కేసులను తెరిచి చూడగా మొత్తం 24.3 కిలోల ఎండు గంజాయి లభించినట్లు అధికారులు తెలిపారు.గంజాయిని ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారని అధికారులు ప్రశ్నించగా.. తాము ఒడిశా నుంచి షిర్డీకి గంజాయిని తీసుకెళ్తున్నట్లు నిందితులు చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.

నిజామాబాద్ జిల్లా రూ.10 వేల కోసం రవాణా గంజాయి రవాణా కోసం గుర్తుతెలియని వ్యక్తి తమకు రూ.10 వేలు ఇచ్చినట్లు నిందితులు వెల్లడించారని అధికారులు తెలిపారు. షిర్డీలో ఓ నిర్దిష్ట ప్రదేశంలో ఆటో సిద్ధంగా ఉంటుందని, గంజాయిని ఆ ఆటోలో పెట్టాలని తమకు సూచించినట్లు విచారణలో చెప్పినట్లు పేర్కొన్నారు.పోలీసులు తెలిపిన



వివరాల ప్రకారం.. పట్టుబడిన వారిని ఒడిశాకు చెందిన గణేష్ పోలి (20), దీపక్ సాహు (21)గా గుర్తించారు. వారి నుంచి 24.3 కిలోల గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. గంజాయి రవాణా వెనుక ఉన్న వ్యక్తులు, నెట్‌వర్క్‌పై కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సంయుక్తంగా తనిఖీలు ఈ తనిఖీల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ మల్లేశ్, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సిబ్బంది శైలేష్, సలీం, దేవేందర్‌తో పాటు ఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో నిర్వహించిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడటంతో రైల్వే మార్గంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘాను మరింత పెంచే అవకాశం ఉంది.

# అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం





- **పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది**

**సంగెం మన దునియా ఆగష్టు 22**

గీసుగొండ మండలం ఉకల్ క్రాస్ లోని ఎస్ఎస్ గార్డెన్ లో గీసుగోండ,సంగెం మండలాలుడ 15,16,17వ డివిజన్ ల పరిధిలోని పేద కుటుంబాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హత ఉన్నప్పటికీ అనేక మంది పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.17వ డివిజన్ కి 4339 కి నూతన స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ కార్డు కేవలం ఒక గుర్తింపు కార్డు మాత్రమే కాదని, పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలకు ఇది కీలక ఆధారమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.నా








# నిజామాబాద్ రూరల్‌లో రెవెన్యూ కార్యాలయాలకు శంకుస్థాపన

**అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆధ్వర్యంలో ముందడుగు**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. నియోజకవర్గంలోని ఇందల్వాయి, మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డితో కలిసి శనివారం గూపన్‌పల్లిలో శంకుస్థాపన చేశారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాలుగు కార్యాలయాల భవన నిర్మాణాలకు సామూహికంగా శంకుస్థాపన నిర్వహించారు. మూడు తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలకు ఒక్కో కార్యాలయానికి రూ.2.25 కోట్ల చొప్పున నిధులు కేటాయించగా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.1.75 కోట్ల నిధులతో పనులు చేపట్టనున్నారు.ప్రజలకు మెరుగైన, సమర్థవంతమైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో కార్యాలయ భవనాలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. నూతన కార్యాలయాల నిర్మాణంతో ప్రజలు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, పరిపాలనా సేవలను ప్రజలకు చేరువ చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో నియోజకవర్గానికి అభివృద్ధి పనులు మంజూరు చేయించుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రజా అవసరాలను ప్రస్తుత ప్రభుత్వం



ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి అవసరమైన నిధులు, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకు రావడంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా



కలెక్టర్ భవేశ్ మిశ్రా, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నగర మేయర్ ఉమారాణి , వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగర మేయర్ ఉమారాణి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 27వ తేదీన మహా ధర్నా

**మన దునియా, ఆగస్ట్ 22,మంచిర్యాల జిల్లా**



ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 27న నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి (టిజిఈజేఏసి) జిల్లా నాయకులు తెలిపారు. మహా ధర్నాకు అనుమతి కోరుతూ టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి లు శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల సహాయ పోలీసు కమిషనర్(ఏసిపి) ప్రకాష్ లను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం, జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగుల అభీష్టం మేరకు మహా ధర్నాను శాంతియుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, న్యాయమైన డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగుల సమస్యలను ప్రతిబింబించే ఉద్యోగుల గొంతుక పత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాస్ దేశ్‌పాండే, అత్తె సుధాకర్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, శ్రవణ్‌కుమార్, గోపాల్ రాంకుమార్, తిరుపతి, నడిమెట్ల సత్యనారాయణ, ఎండీ యూసఫ్, రాజేందర్, వసంత్ లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత.. మంత్రి పొంగులేటి రాజీనామాకు బీజేపీ డిమాండ్?



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

రాష్ట్రంలో 22ఏ భూముల వ్యవహారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో సమీక్షలో పాల్గొన్న మంత్రిని ఘెరావ్ చేశారు.

**హాల్‌లోని దూసుకెళ్లేందుకు యత్నం..**

ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ.. 22ఏ భూముల వ్యవహారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రాజీనామా చేయాలని డిమాండ్? చేశారు. రాత్రికి రాత్రే సక్రమమైన అనుమతులున్న భూములు 22ఏలోకి వెళ్లడంతో సాధారణ ప్రజలు బ్యాంకు లోన్లు తీసుకునే వెసులుబాటు కోల్పోయారన్నారు. దీనికి మంత్రి పొంగులేటి బాధ్యత వహించాలన్నారు. అప్పటి వరకు ఆయనను కలెక్టరేట్? దాటనివ్వబోమని భీష్మించారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కలిసి కలెక్టరేట్?లోని సమావేశంలో హాల్?లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు ఈ సందర్భంగా పలువురిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్?స్టేషన్?కు తరలించారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ, కానిస్టేబుల్

**మన దునియా,హైదరాబాద్, చందానగర్:ఆగస్టు 22**

హైదరాబాద్:చందానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు దర్యాప్తు, ఛార్జ్ షీట్ దాఖలు చేయడం కోసం రూ. 75,000 లంచం డిమాండ్ చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ బందేల బల్ రాజ్ ఏవో-1, కానిస్టేబుల్ బి. రాఘవేంద్ర ఏవో-2లను రంగారెడ్డి రేంజ్ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐ సూచన మేరకు ఆయన ఆఫీసు టేబుల్ డ్రా నుండి రూ. 75,000 లంచం మొత్తాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇదివరకే ఎస్ఐ రూ.20,000 నగదును స్వీకరించగా,కానిస్టేబుల్ యూపీఐ ద్వారా రూ.10,000 చొప్పున అక్రమ ప్రయోజనం పొందినట్లు ఏసీబీ తెలిపింది. నిందితులను అరెస్ట్ చేసి, హైదరాబాద్‌లోని ఎస్పిఈ ఒ ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తున్నారు.

ప్రజా విజ్ఞప్తి

ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను గానీ, వాట్సాప్ 9440446106 లేదా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సంప్రదించాలని అధికారులు కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టండి..

● లండన్ కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శనలో సీఎం రేవంత్ రెడ్డి



మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 22

హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఇవాళ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా యువ పారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం కోరారు. స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాల నిర్ణయం తీసుకున్నాయి.

**తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి:**

ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా సీఎం కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట గారు, 'ఫ్రూగల్ ఏఐ' కో–చైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు ప్రత్యేకంగా సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, సంయుక్తంగా పరిశోధనలు చేపట్టడం, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించడం వంటి అంశాల్లో భాగస్వామ్యానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి.

**తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి బలం:**

ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న 'తెలంగాణ రైజింగ్' లక్ష్యానికి ఈ సమావేశం మరింత బలం చేకూర్చనుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కానిస్టేబుళ్ల మధ్య ఘర్షణ

మన దునియా,వరంగల్: ఉర్సుగుట్ట:ఆగస్టు 22



వరంగల్: ఉర్సుగుట్ట వద్ద ఓ బార్ లో మద్యం మత్తులో న్యూసెన్స్ చేస్తున్న బెటాలియన్ కానిస్టేబుల్ పై బార్ సిబ్బంది 112కు ఫిర్యాదు చేశారు. అక్కడికి చేరుకున్న బీట్ కానిస్టేబుల్ సంతోష్ రెడ్డి, సదరు కానిస్టేబుల్ ను అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచిస్తూ చెంపపై కొట్టినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడు తిరిగి సంతోష్ రెడ్డిపై చేయి చేసుకోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. అనంతరం సంతోష్ రెడ్డి, స్థానికులు కలిసి బెటాలియన్ కానిస్టేబుల్ ను లాఠీతో విపరీతంగా కొట్టినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఎంత దుర్మార్గంగా కొట్టారో చూడవచ్చు..

# పేదల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత













- **ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష**
- **సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి**
- **పలు అంశాలు మంత్రి దృష్టికి తీసుకెళ్ళిన ఎమ్మెల్యే**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిజామాబాద్ కలెక్టరేట్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, భూ రీ సర్వే, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జక్రాన్‌పల్లి మండలం పడకల్ ప్రాంతంలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ వివాదాన్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. ఏళ్లుగా భూములు సాగు చేసుకుంటూ జీవిస్తున్న అర్హులైన పేదలకు ఇబ్బందులు కలగకుండా పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఇండ్ల నిర్మాణానికి వినియోగించేలా ఇసుకను అందుబాటులో కల్పించాలని కోరారు. మోపాల్ మండలంలో ఇసుక నిల్వలు అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను తీసుకెళ్లాల్సి వస్తుందని సోదాహరణంగా మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి ద్వారా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వేకు శ్రీకారం చుట్టామని, ప్రతి జిల్లాలో సుమారు 70 గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సర్వే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. భూ సర్వే విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఎమ్మార్వోలు, సర్వేయర్లు, సబ్ రిజిస్ట్రార్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించవద్దని సూచించారు. ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై కూడా మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. రెండో విడతలో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని, అవసరమైన పనులకు అనుగుణంగా పథకాన్ని విస్తరించామని పేర్కొన్నారు. పథకంపై లబ్ధిదారులు, ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి తెలిపారు. ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు లక్షలకు పైగా ఇళ్లను కేటాయించామని, రెండో విడతలో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రతిపాదించిన పడకల్ భూ సమస్య , పేదలకు పట్టాల మంజూరు, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా, మోపాల్ మండలం నుంచి ఇతర ప్రాంతాల నుంచి ఇసుక తరలింపునకు అనుమతుల అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వం సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖపై మరో కంప్లైంట్..

**' బర్తరఫ్ చేయాల్సిందే' అంటూ డిమాండ్**

మన దునియా,హైదరాబాద్: ఆగస్టు 22

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ అంశం తీవ్రంగా చర్చనీయాంశమైంది. కొండా సురేఖ వ్యవహారశైలి, ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవిని కలిసే అధికారికంగా ఫిర్యాదు చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఎమ్మెల్యేల ఫిర్యాదుపై మల్లు రవి స్పందిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి కొండా సురేఖ ఇచ్చిన వివరణను పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఖండించాల్సిన బాధ్యత సురేఖదే..**

ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై ఆమె కుమార్తె చేసిన అనుచిత వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ బహిరంగంగా ఖండించాలని, అలా చేయడం ఆమె కనీస బాధ్యత అని పేర్కొన్నారు. 'డబ్బులు ఇచ్చి సీటు కొన్నారు' అంటూ వచ్చిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర కలకలం రేపాయని, దీనిపై సీరియస్‌గా దృష్టి సారించామని తెలిపారు. మరోవైపు నేత చిన్నారెడ్డి వ్యవహారంలోనూ కమిటీ పరిశీలన పూర్తయ్యాక తుది చర్యలు ఉంటాయని చెప్పారు. సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంబంధించి ఇప్పటివరకు తమకు ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని తేల్చిచెప్పారు. త్వరలోనే క్రమశిక్షణా కమిటీ పూర్తిస్థాయిలో సమావేశమై పార్టీ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కీలక నిర్ణయాలు తీసుకోనుందని మల్లు రవి వెల్లడించారు.





మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# టీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి మంత్రి కొండా సురేఖ లేఖ

**తనను, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 22**

టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ తనకు జారీ చేసిన నోటీసుకు ఇప్పటికే వివరణ సమర్పించినప్పటికీ.. తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కొందరు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు బహిరంగంగా అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం వెనుక ఉన్న వ్యక్తులను నిష్పాక్షికంగా గుర్తించి, వారిపై పార్టీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవికి రాసిన లేఖలో కోరారు.

కమిటీ నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నమా?

క్రమశిక్షణా కమిటీ విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగ విమర్శలు చేయడం, తన రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇవ్వడం, తనపై చర్యలు తీసుకోవాలని మీడియా వేదికగా డిమాండ్ చేయడం వెనుక ఉద్దేశాలను కూడా పరిశీలించాలని మంత్రి కోరారు. క్రమశిక్షణా కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా అనే కోణంలోనూ విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.

**'పార్టీ క్రమశిక్షణపై గౌరవం ఉంది'**

పార్టీ క్రమశిక్షణపై తనకు పూర్తి గౌరవం ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే సీనియర్ బీసీ మహిళా నాయకురాలైన తనపై తీవ్ర వ్యాఖ్యలతో సామూహిక దాడులు జరుగుతున్న సమయంలో పార్టీ నాయకత్వం మౌనం వహించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై వ్యాఖ్యలు చేస్తూ, తనపై చర్యలు తీసుకోవాలని మీడియా ముందు డిమాండ్ చేస్తున్న వారి వెనుక ఉన్న ఉద్దేశాలను పార్టీ నాయకత్వం పరిశీలించాలని కోరారు. పార్టీ విలువలకు కట్టుబడి చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై పార్టీ క్రమశిక్షణా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని కొండా సురేఖ కోరారు.

# తొలి బంతికే వికెట్.. మిచెల్ స్టార్క్ సరికొత్త రికార్డు!



టెస్టు మ్యాచ్ తొలి బంతికే వికెట్ తీసిన స్టార్క్


**బంగ్లాదేశ్‌తో టెస్టులో ఓపెనర్ షాద్మాన్ ఇస్లాంను ఔట్ చేసిన వైనం**
**గతంలో మూడుసార్లు ఈ ఫీట్ సాధించిన పెడ్రో కొలిన్స్**
**టెస్టు తొలి ఓవర్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్ స్టార్క్**

ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ క్రికెట్‌లో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఒక టెస్టు మ్యాచ్ ఆరంభంలో, వేసిన తొలి బంతికే వికెట్ పడగొట్టడం అతనికి ఇది నాలుగోసారి కావడం విశేషం. ఈ అరుదైన ఘనత సాధించిన ప్రపంచపు తొలి బౌలర్‌గా స్టార్క్ చరిత్ర సృష్టించాడు.సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో స్టార్క్ ఈ మైలురాయిని చేరుకున్నాడు. మ్యాచ్‌లో బౌలింగ్ ప్రారంభించిన అతను, తను వేసిన మొదటి బంతికే బంగ్లాదేశ్ ఓపెనర్ షాద్మాన్ ఇస్లాంను పెవిలియన్ పంపాడు. కామెరూన్ గ్రీన్ పట్టిన క్యాచ్‌తో షాద్మాన్ వెనుదిరిగాడు.గతంలో వెస్టిండీస్ మాజీ ఫాస్ట్ బౌలర్ పెడ్రో కొలిన్స్ టెస్టుల్లో మూడుసార్లు మ్యాచ్ తొలి బంతికే వికెట్ పడగొట్టాడు. ఇందులో అత్యంత ఆసక్తికరమైన అంశమేమిటంటే, ఆ మూడు సందర్భాల్లోనూ కొలిన్స్ బంగ్లాదేశ్ ఓపెనర్ హన్నన్ సర్కార్‌ను ఔట్ చేయడం గమనార్హం.ఈ వికెట్‌తో మిచెల్ స్టార్క్ మరో ఘనతను కూడా అందుకున్నాడు. టెస్ట్ మ్యాచ్ ఆరంభ ఓవర్‌లో అత్యధిక వికెట్లు తీసిన మాజీ ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ (8) రికార్డును ఆసీస్ పేసర్ అధిగమించాడు. ఇక టెస్టుల్లో ఏ ఇన్నింగ్స్‌లోనైనా మొదటి ఓవర్‌లో అత్యధిక వికెట్లు (28) తీసిన రెండో బౌలర్‌గా స్టార్క్ నిలిచాడు. ఈ జాబితాలో జేమ్స్ అండర్సన్ 29 వికెట్లతో ప్రస్తుతం అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# ప్రపంచ బ్యాడ్మింటన్: గాయత్రి-ట్రీసా జోడీకి కాంస్యం

**ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో గాయత్రి-ట్రీసాకు కాంస్యం**
**సెమీఫైనల్‌లో చైనా జోడీ చేతిలో ఓటమి**
**మూడు గేమ్‌ల పాటు సాగిన హోరాహోరీ పోరు**
**తొలి గేమ్ గెలిచినా పుంజుకోలేకపోయిన భారత జోడీ**
**ఇటీవలే అర్జున అవార్డుకు ఎంపికైన గాయత్రి-ట్రీసా**

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల డబుల్స్ జోడీ పుల్లెల గాయత్రి గోపీచంద్ - ట్రీసా జాలీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. శనివారం జరిగిన హోరాహోరీ సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈ జోడీ పరాజయం పాలవడంతో కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇటీవలే ప్రతిష్ఠాత్మక అర్జున పురస్కారానికి ఎంపికైన ఈ ద్వయం, ఈ మెగా టోర్నీలోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది.సెమీఫైనల్‌లో గాయత్రి-ట్రీసా జోడీ చైనాకు చెందిన లియు షెంగ్షు, టాన్ నింగ్ ద్వయంతో తలపడింది. మూడు గేమ్‌ల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత జోడీ 21-18, 13-21, 8-21 తేడాతో ఓటమిని చవిచూసింది.తొలి గేమ్‌లో ఇరు జట్ల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఒక దశలో 16-18తో వెనుకబడినప్పటికీ, అద్భుతంగా పుంజుకున్న గాయత్రి-ట్రీసా 21-18తో గేమ్‌ను సొంతం చేసుకున్నారు. అయితే, ఆ తర్వాత చైనా జోడీ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. రెండో గేమ్‌ను 21-13తో, నిర్ణయాత్మక మూడో గేమ్‌ను 21-8తో సునాయాసంగా గెలుచుకుని ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ ఓటమితో గాయత్రి-ట్రీసా జోడీ ప్రస్థానం కాంస్య పతకంతో ముగిసింది.





# శ్రీలంకతో రెండో టెస్టుకు ముందు కుల్దీప్‌కు గంభీర్ కీలక సూచన!

**వికెట్ల కోసం తొందరపడొద్దని కుల్దీప్‌కు గంభీర్ సూచన**

**మంచి స్పెల్‌పై దృష్టి పెట్టాలని సూచించిన గంభీర్**

**20 వికెట్లు తీయగల బౌలింగ్ దళమే లక్ష్యమని వివరణ**

**పరిస్థితులకు తగ్గట్టే తుది జట్టును ఎంచుకుంటామని స్పష్టీకరణ**

**కుల్దీప్‌ను అత్యంత ప్రమాదకర బౌలర్‌గా అభివర్ణన**

వికెట్లు తీయాలనే ఆత్రుతతో బౌలింగ్ చేయకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని భారత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు సూచించాడు. శ్రీలంకతో ఆదివారం ప్రారంభమయ్యే రెండో టెస్టు నేపథ్యంలో జట్టు కూర్పుపై చర్చ జరుగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు చేశాడు.గాలేలో జరిగిన తొలి టెస్టులో కుల్దీప్ ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. దీంతో రెండో టెస్టులో అతడి స్థానం గురించి చర్చ జరుగుతోంది. జట్టులో సారాంశ్ జైన్ రూపంలో మరో స్పిన్ ఆల్‌రౌండర్ కూడా అందుబాటులో ఉన్నాడు.అయితే టెస్టు మ్యాచ్ గెలవాలంటే 20 వికెట్లు తీయగల అత్యుత్తమ బౌలింగ్ దళాన్ని ఎంపిక చేస్తామని గంభీర్ స్పష్టం చేశాడు. పరిస్థితులను బట్టి తుది జట్టును నిర్ణయిస్తామని చెప్పాడు.కుల్దీప్‌తో తన చర్చల గురించి మాట్లాడుతూ.. వికెట్ల కోసం అత్యాశ పడకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలిపాడు. రిస్ట్ స్పిన్నర్లు వికెట్ల కోసం ఆత్రుత పడితే బౌలింగ్‌పై నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నాడు. కుల్దీప్ సామర్థ్యంపై తమకు పూర్తి నమ్మకం ఉందని గంభీర్ పేర్కొన్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా అతడు ప్రమాదకర బౌలర్‌గా మారగలడని తెలిపాడు. అయితే పరిస్థితులకు అనుగుణంగా ఫలితం ఇచ్చే బౌలింగ్ దళానికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశాడు. గాలే టెస్టు పిచ్‌పై కూడా గంభీర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. స్పిన్నర్లు, పేసర్లు, బ్యాటర్లకు ఆ పిచ్ సహకరించిందని అన్నాడు. ఐదు రోజుల పాటు తీవ్రంగా శ్రమిస్తేనే టెస్టు మ్యాచ్ గెలవగలమని చెప్పాడు. అలాగే ఐదుగురు ప్రధాన బౌలర్లతో ఆడటం జట్టుకు వ్యూహాత్మకంగా ప్రయోజనకరమని పేర్కొన్నాడు. ఫ్లాట్ పిచ్‌లపై బౌలర్లను రొటేట్ చేసేందుకు ఇది అవకాశం ఇస్తుందని తెలిపాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# మూడోసారి గర్భం రూమర్స్‌పై కరీనా కపూర్ ఫన్నీ రియాక్షన్!



బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన మూడో ప్రెగ్నెన్సీపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలకు తనదైన శైలిలో సరదాగా స్వస్తి పలికారు. ఇటీవల ఆమెకు సంబంధించిన కొన్ని ఫోటోలలో పొట్ట కాస్త పెరిగినట్లు కనిపించడంతో, కరీనా గర్భవతి అంటూ పెద్ద ఎత్తున ప్రచారం మొదలైంది. ఈ వార్తలపై కరీనా శనివారం తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ వేదికగా స్పందించారు. పొట్ట పెరిగినట్లు ఉన్న ఓ వ్యక్తి ఫోటోను షేర్ చేస్తూ, దానికి 'హట్ న బే' అనే క్యాప్షన్‌ను జత చేశారు. దానికి నవ్వుతున్న ఎమోజీలను, పిజ్జా ఎమోజీని జోడించారు. అంతేకాకుండా, 'హమ్ ఆప్కే హై కౌన్' చిత్రంలోని 'చాక్లెట్ లైమ్ జ్యూస్' పాటను బ్యాక్‌గ్రౌండ్‌లో ఉంచారు. తద్వారా తన పొట్ట పెరగడానికి కారణం గర్భం కాదని, పిజ్జా వంటి ఆహారం పదార్థాలేనని ఆమె పరోక్షంగా స్పష్టం చేశారు. గతంలోనూ ఇటువంటి పుకార్లు వచ్చినప్పుడు కరీనా బంధువు సబా పటౌడీ స్పందించారు. కెమెరా యాంగిల్ సరిగ్గా లేకపోవడం వల్లే ఆ ఫోటోలో కరీనా అలా కనిపించారని, ఆమె ఎంతో స్లిమ్‌గా, క్లాసీగా ఉన్నారని వెల్లడించారు. అనవసరమైన ఊహాగానాలకు దూరంగా ఉండాలని ఆమె కోరారు. ఇదివరకు న్యూయార్క్ వెకేషన్ సమయంలోనూ ఇలాంటి రూమర్స్ రాగా, "అదంతా పిజ్జా, వైన్ మహిమ" అంటూ కరీనా వాటిని కొట్టిపారేయడం విశేషం.

# సెప్టెంబరు 1 నుంచి తమిళ సినిమాలు నో రిలీజ్... కారణం ఇదే!

**ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలపై థియేటర్ యాజమాన్యాలతో వివాదం**

**ఎనిమిది వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని డిమాండ్**

**నిర్మాతల మండలి కీలక ప్రకటన, షూటింగ్‌లకు ఇబ్బంది లేదు**

తమిళ చిత్ర పరిశ్రమలో మరోసారి సంక్షోభం నెలకొంది. ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలపై థియేటర్ యాజమాన్యాలతో తలెత్తిన విభేదాల నేపథ్యంలో, 2026 సెప్టెంబర్ 1 నుంచి కొత్త సినిమాల విడుదలను నిలిపివేయాలని తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ (టీఎఫ్‌పీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివాదానికి ప్రధాన కారణం.. థియేటర్లలో విడుదలైన సినిమాలను ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ చేసే కాలపరిమితి. సినిమా విడుదలైన ఎనిమిది వారాల తర్వాతే ఓటీటీలోకి రావాలని థియేటర్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. సినిమాలు త్వరగా ఓటీటీలో అందుబాటులోకి రావడం వల్ల ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గుతోందని, తద్వారా తమ వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, నిర్మాతలు మాత్రం తమ వాణిజ్యపరమైన వెసులుబాటును కోరుకుంటున్నారు. ఈ వివాదం పరిష్కారమయ్యే వరకు కొత్త సినిమాలను విడుదల చేయకూడదని నిర్మాతల మండలి స్పష్టం చేసింది. అయితే, ఇది పూర్తిస్థాయి బంద్ కాదని, సినిమా షూటింగ్‌లు, పోస్ట్ ప్రొడక్షన్ పనులు యథావిధిగా కొనసాగుతాయని వెల్లడించింది. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, తమిళనాడు థియేటర్ యజమానుల సంఘం ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిణామం సెప్టెంబర్ నెలతో పాటు ఆ తర్వాత విడుదల కావాల్సిన పలు చిత్రాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.




# బాలీవుడ్ లో ఏజ్ గ్యాప్ పై మనీషా వ్యాఖ్యలు మరోసారి వైరల్

బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య వయసు అంతరం, మహిళా నటులు ఎదుర్కొంటున్న వివక్షపై సీనియర్ నటి మనీషా కొయిరాలా చేసిన కొన్ని పాత వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ప్రముఖ నటి సిమీ గరేవాల్ నిర్వహించిన 'రెండవూ విత్ సిమీ గరేవాల్' అనే చాట్ షోలో పాల్గొన్నప్పుడు ఆమె ఈ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మనీషా మాట్లాడుతూ.. "ఇది నిజంగా చాలా బాధాకరమైన విషయం. మన పరిశ్రమలో మనవళ్లు, మనవరాళ్లు ఉన్న నటులు కూడా ఇప్పటికీ హీరోలుగా నటిస్తున్నారు. కానీ ఒక నటికి పెళ్లి అయిందంటే చాలు, ఆమెను ఇక సినిమాలకు పనికిరాదన్నట్టు చూస్తారు. హీరో, హీరోయిన్ల మధ్య వయసు అంతరం స్పష్టంగా కనిపిస్తుంది. 40, 50 ఏళ్ల హీరో పక్కన కుర్ర హీరోయిన్ ఎందుకు? 40 ఏళ్లు పైబడిన హీరోయిన్ ఎందుకు ఉండకూడదు?" అని ప్రశ్నించారు. పరిశ్రమలో మహిళలపై ఎన్నో ఆంక్షలు ఉన్నాయని, అయితే కాలక్రమేణా మహిళలు వాటికి వ్యతిరేకంగా పోరాడతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి సిమీ గరేవాల్ స్పందిస్తూ.. సినిమాల్లో హీరోయిన్లను కేవలం హీరో కోరికలను తీర్చే ఒక వస్తువుగా చూడటం వల్లే ఈ పరిస్థితి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. సిమీ వ్యాఖ్యలపై మనీషా స్పందిస్తూ, "ఒకరిచేత ఆరాధించబడటం మంచి విషయమే. కానీ కేవలం దానికే పరిమితం చేస్తే అది బాధాకరం. ఈ పరిస్థితిని మార్చడానికి మహిళలు కూడా ముందుకు రావాలి. తమ ప్రతిభతో, నటనతో నిరూపించుకోవాలి. నా శరీరాన్ని కాదు, నా పనిని, నా టాలెంట్‌ను చూడండి అని చెప్పగలగాలి. తెలివిగా వ్యవహరించి, ప్రజల దృష్టిని శరీరం నుంచి నటన వైపు మళ్లించాలి" అని వివరించారు. ఈ పాత ఇంటర్వ్యూ ఇప్పుడు మళ్లీ తెరపైకి రావడంతో, చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై చర్చ మరోసారి ఊపందుకుంది.





# నాన్నా.. నువ్వే నా తొలి హీరో: రామ్ చరణ్

మెగాస్టార్ చిరంజీవి శనివారం (ఆగస్టు 22) తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో, ఆయన తనయుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి సోషల్ మీడియా వేదికగా అత్యంత హృద్యమైన రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తన జీవితంలో తండ్రి స్థానం ఏమిటో వివరిస్తూ చరణ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో చరణ్ ఓ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్నా. మీరే నా మొదటి హీరో, నా అతిపెద్ద స్ఫూర్తి. ప్రతి విషయంలో నేను సంప్రదించేది మిమ్మల్నే. నా జీవితంలోని ప్రతి ఎత్తుపల్లంలో మీ ప్రేమ, మార్గదర్శకత్వం, నాపై మీరు ఉంచిన నమ్మకమే నాకు అతిపెద్ద బలంగా నిలిచాయి. మీరు నా జీవితంలో ఉండటం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. మీకు సంపూర్ణ ఆరోగ్యం, సంతోషం కలగాలని, మరెన్నో అద్భుతమైన సంవత్సరాలు గడపాలని కోరుకుంటున్నాను. మాటల్లో చెప్పలేనంత ప్రేమతో... నాన్నా" అని రాసుకొచ్చారు. తండ్రిపై తనకున్న ప్రేమను, గౌరవాన్ని రామ్ చరణ్ ఎన్నో సందర్భాల్లో చాటుకున్నారు. తాజాగా ఆయన చేసిన ఈ పోస్ట్ తండ్రీకొడుకుల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని, తన ఎదుగుదలలో చిరంజీవి పాత్ర ఎంత కీలకమో మరోసారి స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం రామ్ చరణ్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మెగా అభిమానులు ఈ పోస్ట్‌ను విస్తృతంగా షేర్ చేస్తూ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com